ప్రజాశక్తి
బుధవారం 30 జులై 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

అనుమతి లేకుండా

స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు అక్రమం

అడ్డగించిన వడ్డివానికుంటవాసులు



కాలనీవాసులు అడ్డుకోవడంతో స్మార్ట్‌మీటర్లను వెనక్కి తీసుకెళుతున్న అదానీ కంపెనీ సిబ్బంది

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఇళ్ల యజమానుల అనుమతి లేకుండా స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు అక్రమమని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ఒంగోలు నగర పరిధిలోని సుందరయ్యనగర్, వడ్డివానికుంటలో మంగళవారం స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును స్థానికులు అడ్డుకున్నారు. ఇంటి యజమానుల అనుమతి లేకుండా అదానీ కంపెనీ టెక్నీషియన్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకున్నారు. విషయం గురించి తెలుసుకున్న సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, నాయకులు బివి.రావు, రామకష్ణదాసు తదితరులు అక్కడికి చేరుకొని ప్రజలతో చర్చించారు. ఎవరి అనుమతితో ఈ ప్రక్రియ జరుగుతోందని అదానీ ప్రతినిధులను ప్రశ్నించారు. దీంతో టెక్నీషియన్లు అక్కడి నుంచి వెనుదిరిగారు. ఈ సందర్భంగా చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ వినియోగ దారులకు ముందుగానే సమాచారం ఇవ్వకుండా, స్మార్ట్ మీటర్ల వల్ల కలిగే లాభ నష్టాలపై అవగాహన కల్పించకుండా మీటర్లు బిగించడం దారుణమన్నారు. పెంచిన విద్యుత్ భారాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 5న ఒంగోలు విద్యుత్ భవన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నిండిన రిజర్వాయర్లు



- శ్రీశైలం, సాగర్ జలాశయాల గేట్లు ఎత్తివేత
- ఏడాది సాగర్ ఆయకట్టుకు నీటి ఇక్కట్లు తీరినట్లే..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

కృష్ణానదికి వరదనీరు పోటెత్తుతోంది. భారీ ప్రాజెక్టులు నీటితో కళకళలాడుతున్నాయి. సరిగ్గా ఖరీఫ్ సీజను ముగిసే సమయానికి శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లు నిండి పోయాయి.గరిష్టనీటి మట్టం దాటిపోవడంతో రెండు రిజర్వాయర్ల గేట్లను ఎత్తేశారు.దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలంలోకి ఇన్‌ఫ్లో 2.39 లక్షల క్యూసెక్కులు వస్తోంది. 2.28 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న సాగర్ డ్యామ్‌కు వదులుతున్నారు. ప్రస్తుతం శ్రీశైలం నీటిమట్టం 885 అడుగులకు గానూ 883 అడుగుల మేరకు ఉంది.

ఇక దిగువన సాగర్ రిజర్వాయర్ కూడా నిండిపోయింది. దీని గేట్లు కూడా ఎత్తి దిగువన ఉన్న బ్యారే జీలకు నీటిని పంపుతున్నారు. రిజర్వాయర్లు నిండటంతో రైతుల్లో ఆనందం కనిపిస్తోంది. ప్రస్తుతం వర్షాలు లేక ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకం గా మారింది. ఈ నేపథ్యంలో మాగాణిపై ఆశలు పెట్టుకున్నారు. ఆరుతడి పంటలకు నీటి అవసరం కీలకంగా ఉంది. సాగర్ ఆయ కట్టుకు నీటికి ఢోకా లేనట్లే. గతేడాది కూడా రిజర్వాయర్‌లు నిండినా ఆఖరు నిమిషం వరకూ సాగుపై ఏ నిర్ణయం తీసుకోలేదు. ఈ ఏడాది ముందుగానే రిజర్వార్లు నిండి పోయాయి. దిగువకు నీటిని వదులుతున్నారు. కృష్ణా బ్యారేజీకి నీరు చేరుతోంది. దీంతో డెల్టా ప్రాంతానికి నీటి సమస్య తీరినట్లే. బాపట్ల, చీరాల ప్రాంతంలో డెల్టా ఆయకట్టు ఉంది. ఇక ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 4.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇందులో రెండు లక్షల ఎక రాలు మాగాణి ఉండగా.. మిగతాది ఆరుతడి పంటల విస్తీర్ణంగా ఉంది. రబీలో మాగాణితో పాటు అనేక పంటలకు ▶ 2లో



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

సిఆర్‌జెడ్ నిబంధనల

ఉల్లంఘనలపై కఠినచర్యలు 2లో ▲



పొగాకును పరిశీలిస్తున్న రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచాలి 4లో ▲



సైకిళ్లను అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ 4లో ▲

పద్ధతి మార్చుకోండి..

- సీరియస్‌గా పనిచేయడం నేర్చుకోండి
- పక్కా సమాచారం లేకుండా కౌన్సిల్‌కు వస్తే ఎలా .?
- అధికారులపై ఎమ్మెల్యే దామచర్ల ఆగ్రహం
- 117 అంశాలు ఆమోదం, 7 అంశాలు రద్దు
- వాడీవేడిగా కౌన్సిల్ సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల, పాల్గొన్న సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్, మేయర్ సుజాత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పద్ధతి మార్చుకొని సీరియస్‌గా పనిచేయటం నేర్చుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కార్పొరేషన్ అధికారు లను ఆదేశించారు. కౌన్సిల్‌కు సమాచారం లేకుండా వచ్చిన అధికారులపై ఆయన మండిపడ్డారు. పక్కా సమాచారం లేకుండా కౌన్సిల్‌కు వస్తే ఎలా .? అని ప్రశ్నించారు. స్థానిక కార్పొరేషన్ సమావేశ మందిరంలో మంగళవారం మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన ఒంగోలు నగరపాలక సంస్థ కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. సమావేశంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ కుమార్, టిడిపి, జనసేన, వైసిపి కార్పొరేటర్లు, మున్సిపల్ అధికార, సిబ్బంది హాజరయ్యారు. అజెండాలో 124 అంశాలు ఉండగా వాటిలో 7 అంశాలను రద్దు చేశారు.. మిగిలిన 117 అంశాలు సభ్యుల అంగీకారంతో ఆమోదిం చారు. కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలపై వాడీ వేడి చర్చ జరిగింది. ప్రధానంగా అమృత్ పథకంలో నిధులు విషయం, ఎన్టీఆర్ కళాక్షేత్రం లీజు విషయంపై ▶ 2లో



జైలులో కరేడు ఉద్యమ నాయకులను పరామర్శించి.. వస్తున్న సిపిఎం నాయకులు

జైలులో 'కరేడు' ఉద్యమ నాయకులకు

సిపిఎం నేతల పరామర్శ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలం, కరేడులో బలవంతపు భూసేకరణకు వ్యతి రేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాల్గొన్న నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి.. జైలుకు పంపిన ప్రభుత్వం తీరును సిపిఎం తీవ్రంగా ఖండించింది. మంగళవారం సాయంత్రం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె. మాబు ఆధ్వర్యంలో పార్టీ నేతల బందం ఒంగోలులోని కేంద్ర కారాగారాన్ని సంద ర్శించి, రిమాండ్‌లో ఉన్న భూ పోరాట బాధి తులను పరామర్శించింది. ఈ సందర్భంగా ఎస్.కె.మాబు మాట్లాడుతూ కరేడులోని రామకృష్ణాపురంలో ముగ్గురు గిరిజన మహిళ లను అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు తరలించడం దుర్మార్గమని విమర్శించారు. కరేడులో 30(ఎ) యాక్ట్‌ను తక్షణం ఉపసంహరించాలని, పోలీసుల ▶ 2లో

సిఆర్‌జెడ్ నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు..

కలెక్టర్ వెంకటమురళి ఆదేశం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల, చీరాల మండలాల మధ్య ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ విజయలక్ష్మిపురం వద్ద సముద్రంలో కలిసే సీ మౌత్' ప్రాంతంలో తీరప్రాంత నియంత్రణ (సిఆర్‌జెడ్) నిబంధనలను ఉల్లంఘించి.. జరిగిన ఆక్రమణపై కఠినచర్యలు తప్పవని కలెక్టర్ జె.వెంకటమురళి హెచ్చరించారు. మత్స్యకారుల ఆందోళనలు, వారు చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో సీ మౌత్ జాయింట్ యాక్షన్ కమిటీతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ, ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి.గ్లోరియా, బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు, ఎమ్మార్వో సలీమా, రెవెన్యూ, ఫిషరీస్, డ్రైనేజ్, పోలీస్, మైనింగ్ తదితర శాఖల అధికారులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీ మౌత్‌ను ఎల్-ఆకారంలో పునరుద్ధరించేందుకు అవసరమైన విస్తీర్ణాన్ని గుర్తించేందుకు సంబంధిత శాఖలు సర్వే నిర్వహించి నివేదికను తక్షణమే సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సిఆర్‌జడ్ పరిధిని సూచిస్తూ ఏర్పాటు చేసిన జెండాలను తొలగించిన గుర్తు తెలియని వ్యక్తులపై విచారణ జరిపి.. నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేట్ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. తీరప్రాంతాల్లో ప్రకతి సమతుల్యతకు భంగం కలిగించే ఏవైనా అక్రమ నిర్మాణాలపై జిల్లా యంత్రాంగం తీవ్రంగా స్పందిస్తుందని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

నిండిన రిజర్వాయర్లు

(మొదటిపేజీ తరువాయి)

సాగర్ నీరే ఆధారం. వైపాలెం, దర్శి, అద్దంకి, సంతనూతలపాడు నియోజకవర్గాలతో పాటు పర్చూరు నియోజకవర్గం సాగర్ కుడికాలువ పరిధిలో ఉన్నాయి. మాగాణితో పాటు మిర్చి, మొక్కజొన్న, కూరగాయలు, పత్తి, పొగాకు వంటి వాణిజ్య పంటలు ఆరుతడి ఆయకట్టులో ఉన్నాయి. ఏదేమైనా రైతులకు సాగునీటిపై స్పష్టత వచ్చింది. రెండు రిజర్వాయర్లు నిండినందున సాగునీటికి ఇబ్బంది లేదనే నమ్మకం రైతుల్లో పెరిగింది. బర్లీ పొగాకుపై నిషేధం ఉన్నందున ప్రత్యామ్నాయంగా ఏ పంటలు వేసుకోవాలన్నదీ వ్యవసాయశాఖ సూచించాల్సిన అవసరం ఉంది.

సిపిఎం నేతల పరామర్శ

(మొదటిపేజీ తరువాయి)

నిర్బంధాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు ఇండోసోల్ కంపెనీకి కేటాయించబోయే భూములపై సర్వే చేసి, అక్రమంగా కేటాయించిన భూములని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అభివద్ధి, ఉపాధి పేరుతో పేదల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్న ప్రభుత్వం వాస్తవానికి పేదల జీవితాలతో చెలగాటమాడుతోందని దుయ్యబట్టారు. ఇప్పటికే లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ కోట్లాది రూపాయలు విలువైన సాగు భూములను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం వెనక ఉన్న దురుద్దేశాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ప్రభుత్వం బలవంతపు భూసేకరణను నిలుపుదల చేయాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ బందంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, బి.రఘురామ్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.శ్రీకాంత్, కరేడు గ్రామస్తులు వరమ్మ, వెంకటేశ్వర్లు, పద్మ, విజయ, సాయికుమార్, వైష్ణవి తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో హెచ్‌ఈవో మృతి

ప్రజాశక్తి-బేస్తవారిపేట

అమరావతి-అనంతపురం హైవే రోడ్డులోని మోక్షగుండం ఆరోగ్య కేంద్రం సమీపంలో రోడ్డు ప్రమాదం మంగళవారం ఉదయం జరిగింది. మోటార్ సైకిల్ వెళ్తున్న నాగేశ్వరరావును బేస్తవారిపేట నుంచి గిద్దలూరు వైపు వెళు న్న కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోక్షగుండం పిహెచ్‌సిలో హెచ్‌ఈఓగా పనిచేస్తున్న సగునాల నాగేశ్వర రావు(56) బలమైన గాయాలు కావడంతో ప్రమాదాన్ని గమనించిన స్థానికులు 108కి సమాచారం అందించారు. 108 సిబ్బంది బాధితులను వైద్య చికిత్సల నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయపడ్డ వ్యక్తిని పరిశీలించిన వైద్యులు అప్పటికే నాగేశ్వరరావు మృతి చెందినట్లు తెలిపారు. ఈ ప్రమాదంపై బేస్తవారిపేట ఎస్ఐ రవీంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పద్ధతి మార్చుకోండి..

(మొదటిపేజీ తరువాయి)

విపక్ష కార్పొరేటర్లు అడిగిన ప్రశలకు ఎమ్మెల్యే దామచర్ల నేరుగా సమాధానమిచ్చారు. అమృత్ పథకంలో నాడు, నేడు నిధులు కేటాయింపు విషయాన్ని వివరించారు. ఎన్టీఆర్ కళాక్షేత్రం వైసిపి పాలనలో భ్రష్టుపట్టిందని, అనుభవం ఉన్న వ్యక్తులకు ఇస్తే బాగుంటుందనే భావనతో కార్తీక్, శంకర్ అనే వ్యక్తులకు ఇచ్చామన్నారు. శంకర్ 2014 -19లో కళాక్షేత్రాన్ని సొంత ఖర్చులతో నడిపిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. గత బిల్లులు కూడా ఆయనకు ఇవ్వలేని పరిస్థితి ఉందని తెలిపారు.

పార్కుల్లో మౌలిక వసతులు కల్పించాలి..

ఒంగోలు నగరంలో ఉన్న అన్నీ పార్కుల్లో మౌళిక వసతులు కల్పించాలని సభ్యులు అడిగిన ప్రశ్నకు శాసనసభ్యులు దామచర్ల స్పందించారు. ప్రతి పార్కుల్లో ఆహ్లాదరకరమైన వాతావరణం ఉండేలా చూడాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, వాకింగ్ ట్రాక్, పరిశుభ్రంగా ఉండాలని, పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా లేకుండా చూసుకోవాలని సూచించారు.

డిసెంబర్ నాటికి ఒంగోలు రూపు రేఖలు మారుస్తా..

ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఒంగోలుకు కొత్త రూపు రేఖలు మార్చేస్తామని శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ధీమా వ్యక్తం చేశారు. గత పాలకుల తప్పిదాలతో నేడు అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఒంగోలులో ఇంకా మెరుగైన పారిశు ధ్యం అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. గతంలో 150 మంది కార్మికులు నెలనెలా జీతాలు తీసుకున్నారే తప్ప.. వారు ఎక్కడా పని చేసిన దాఖలాలు లేవన్నారు. మొత్తం సక్రమమైన మార్గంలో పెట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

వ్యాపారుల అంగీకారంతోనే ట్రంక్ రోడ్డు విస్తరణ..

వ్యాపారులు అంగీకారంతోనే ట్రంక్ రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తెలిపారు. వైసిపి సభ్యులు ఈ విషయంపై కౌన్సిల్‌లో అభ్యతరం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణలో నష్టపోతున్న వ్యాపారులను ఎలా ఆదుకుంటారో చెప్పాలని వివరణ అడిగారు. అనంతరం మేయర్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ నాలుగు సార్లు ట్రంక్ రోడ్డు వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించామని, వారి అభ్యంతరాలు, డిమాండ్లను పరిశీలనలోకి తీసుకున్నామన్నారు. రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోతున్న యజమానులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో రోడ్డు విస్తరణకు 70 శాతం వ్యాపారస్తులు పూర్తి అంగీకారం తెలిపారు. చిత్తశుద్ధితో పని చేస్తామని, ప్రతి ఒక్క వ్యాపారస్తుడిని ఆదుకుంటామని దామచర్ల హామీ ఇచ్చారు.

కూటమిని కలుపుకొని పోతున్నాం..

పొత్తు ధర్మానికి కట్టుబడి కూటమిని కలుపుకొని పరిపాలన సాగిస్తున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మరోసారి స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ఒంగోలు నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ అడిగిన ప్రశ్నలకు దామచర్ల సమాధానం ఇస్తూ.. జనసేన జిల్లా అధ్యక్షునితో సమన్వయం చేసుకుంటూనే ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఏదైనా ఉంటే జిల్లా అధ్యక్షునితో మాట్లాడుకొని అభివృద్ధి పనుల జాబితా ఇస్తే చేపడతామన్నారు. లేదా రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి లెటర్ తెచ్చుకోవాలని మలగాకు సూచించారు. జనసేన, బిజేపి నేతలతోనే కలిసి ప్రయాణం చేస్తున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల మరోసారి స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్లు వేమూరి బుజ్జి, వెలనాటి మాధవరావు, నగర కమిషనర్ వెంకటేశ్వరరావు, టిడిపి, జనసేన, వైసిపి కార్పొరేటర్లు, కార్పొరేషన్ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

వ్యాపారుల అంగీకారంతోనే ట్రంక్ రోడ్డు విస్తరణ..

వ్యాపారులు అంగీకారంతోనే ట్రంక్ రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనతెలిపారు. వైసిపి సభ్యులు ఈ విషయంపై కౌన్సిల్‌లో అభ్యతరం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణలో నష్టపోతున్న వ్యాపారులను ఎలా ఆదుకుంటారో చెప్పాలని వివరణ అడిగారు. అనంతరం మేయర్‌కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ 4 సార్లు ట్రంక్ రోడ్డు వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించామని, వారి అభ్యంతరాలు, డిమాండ్లను పరిశీలనలోకి తీసుకున్నామన్నారు. రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోతున్న యజమాలకు ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో రోడ్డు విస్తరణకు 70 శాతం వ్యాపారస్తులు పూర్తి అంగీకారం తెలిపారు. చిత్తశుద్ధితో పని చేస్తామని , ప్రతి ఒక్క వ్యాపారస్తుడిని ఆదుకుంటామని దామచర్ల హామీ ఇచ్చారు.

కూటమిని కలుపుకొనిపోతున్నాం..

పొత్తు ధర్మానికి కట్టుబడి కూటమిని కలుపుకొని పరిపాలన సాగిస్తున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మరోసారి స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ఒంగోలు నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ అడిగిన ప్రశ్నలకు దామచర్ల సమాధానం చెప్పారు. జనసేన జిల్లా అధ్యక్షునితో సమన్వయం చేసుకుంటూనే ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఏదైనా ఉంటే జిల్లా అధ్యక్షునితో మాట్లాడుకొని అభివృద్ధి పనుల జాబితా ఇస్తే చేపడతామన్నారు. లేదా రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి లెటర్ తెచ్చుకోవాలని మలగాకు సూచించారు. జనసేన, బిజెపి నేతలతోనే కలిసి ప్రయాణం చేస్తున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల మరోసారి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్లు వేమూరి బుజ్జి, వెలనాటి మాధవరావు, నగర కమిషనర్ వెంకటేశ్వరరావు, టిడిపి, జనసేన, వైసిపి కార్పొరేటర్లు, కార్పొరేషన్ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సామగ్రి పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-తర్లుపాడు

మండల కేంద్రమైన తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న 20 మంది పేద విద్యార్థులకు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ చేయూతతో ఒక్కొక్కరికి రూ.250 విలువగల విద్యా సామగ్రిని ఉపాధ్యాయుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ పాఠశాలలో 2010 నుంచి పేద విద్యార్థులకు అవసరమైన సామగ్రిని విద్యా సంవత్సరం మొదటి నుంచి చివరి వరకు అందివ్వటం, విద్యార్థుల విద్యాభ్యాసానికి దోహదపడుతుందని పలువురు బిగ్ హెల్ప్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ అసిస్టెంట్ గోసు శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, అనంతరం తిరిగి బిగ్ హెల్ప్ సంస్థ ద్వారా సహాయం చేసి చేయూతనివ్వాలని ఉత్తేజపరిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్, బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ చైర్మన్ షేక్ చాంద్‌బాషా, సరోజినీ దేవి సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండలంలోని మానేపల్లిలో గల ఉమామహేశ్వర ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎండి ఖాసిం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, సామర్థ్యాలు పరిశీలించారు. విద్యార్థుల హాజరు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుంతలు తవ్వారు.. పూడ్చడం మరిచారు..

- ఇక్కట్లకు గురవుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

కేబుల్ ఏర్పాటు కోసం ఇష్టం వచ్చినట్లుగా గుంతలు తవ్వి వదిలి వేశారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. జియో కేబుల్ నెట్‌వర్క్ కేబుల్ ఏర్పాటు కోసం మూలగుంటపాడు గ్రామపంచాయతీ లోని వెంకటేశ్వర కాలనీ నుంచి దేవి సీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వరకూ మధ్యలో కెఆర్ టైర్స్ వద్ద వెంకటేశ్వర కాలనీలోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద గుంతలు తీశారు. అనంతరం వదిలేశారు. ఒంగోలు నుంచి వచ్చే వాహనాలు, శింగరాయకొండ నుంచి వెళ్లే వాహనాలు ఆ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటాయి. దేవీ సీ ఫుడ్స్ నుంచి వెళ్లే కార్మికులు. కలికివాయ వెళ్లే ప్రజలు అటువైపు నుంచి వెళ్లాల్సి ఉంది. రోడ్డు వెంబడే తీసిన గుంతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ అధికారుల దష్టికి తీసుకువెళ్లినా వారు పట్టించుకోలేదని ప్రజలు వాపోతున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రమాద భరితంగా ఉన్న గుంతలను పూడ్పించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.


మార్జిన్ తవ్విన గుంత


నగదు బహుమతి అందజేస్తున్న పోతినేని శ్రీనివాసరావు

నగదు బహుమతి అందజేత

ప్రజాశక్తి -మద్దిపాడు : మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో సంతనూతలపాడు నియోజక వర్గ స్థాయిలో ఎడ్లకు బండ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీలకు హోరాహోరీగా సాగుతున్నాయి. మంగళవారం నిర్వహించిన పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతకు టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు రూ.15 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజక స్థాయిలో ఎడ్ల పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల సెక్రెటరీ మందపల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఘట్టినేని అయ్యన్న, నల్లూరి శ్రీనివాసరావు, సంతనూతలపాడు ఎఎంసి డైరెక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

స్వమిత్వ సర్వేపై శిక్షణ

ప్రజాశక్తి-టంగుటూరు : అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీ ద్వారా సర్వే నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు ఉన్న కుటుంబాలకు ఖచ్చితమైన భూరికార్డులతో కూడిన రికార్డు ఆఫ్ రైట్స్ (ఆస్తి హక్కు పత్రాలు) అందజేయనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి జి. వెంకటనాయుడు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వమిత్వ అమలు పై మంగళవారం శిక్షణా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఒ మాట్లాడుతూ సర్వే ద్వారా గ్రామీణ ప్రజలకు ఖచ్చితమైన ఆస్తి యాజమాన్య డేటా అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ రామసుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు దారా వెంకటరావు, పి.సునీల్‌బాబు, స్వర్ణకుమార్, పెద్దబ్బాయి, జరీనా, సుబ్బాయమ్మ, రాధిక, ఇంజినీరింగ్, డిజిటల్ సహాయకులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : మండల పరిధిలోని పంచాయతీల కార్యదర్శులకు స్వమిత్వ అములపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని స్థలాలు, పొలాలకు సంబంధించినఅంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ తేళ్ళ రవికుమార్ , డిప్యూటీ ఎంపిడిఒ మురళీ మోహన్,సర్వేయరు శివగణేష్ , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామంలోని సరస్వతీ హైస్కూల్ , ఆర్‌వివి హైస్కూల్ ,ఆక్స్ పర్డ్ హైస్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాల నియంత్రణపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రజియా సుల్తానా మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై, మహిళా హక్కులు చట్టాలపై అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు

స్టేట్ టాక్స్ డిపార్ట్‌మెంట్ వైఖరి పట్ల

ఎల్‌ఐసి ఏజెంట్ల అభ్యంతరం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

గత నాలుగు సంవత్సరాలకు సంబంధించిన ప్రొఫెషనల్ టాక్స్ బకాయిలు ఒకేసారి వసూలు చేయాలని స్టేట్ టాక్స్ డిపార్ట్‌మెంట్ తీసుకున్న వైఖరిపట్ల ఎల్‌ఐసి ఏజెంట్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు బెజవాడ శివయ్య అధ్యక్షతన యూనియన్ నెల్లూరు డివిజన్ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్‌ఐసిఎఒఐ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె. రాజశేఖర్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒక్కసారిగా బకాయిలు కట్టాలని ఒత్తిడి చేయడం అన్యాయమన్నారు. టాక్స్ చెల్లించకపోతే బ్యాంకు ఖాతాలను సీజ్ చేస్తామన్న బెదిరింపులు ఏజెంట్లను మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితికి కారణమైన స్టేట్ టాక్స్ అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న రాజశేఖర్

ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకట్రావు కోశాధికారి జి.ధనుంజయ, వై.కష్ణయ్య, ఆర్.హజరత్ రెడ్డి, ఎ. రంగారావు, కె.వెంకటేశ్వర్లు, ఎస్‌డి.బషీర్, పి.వెంకటేశ్వర్లు, బి.హనుమంతరావు, బి.తిరుపతి నాయుడు, ఎన్.బసవయ్య, సిహెచ్. అమర్‌నాథ్, పి.ఆంజనేయులు, ఎ.సరోజనరావు, ఎం.భోజిరెడ్డి, వై.ప్రభాకరరావు,కె.జ్యోతి పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి కృషి : మంత్రి

ప్రజాశక్తి-టంగుటూరు

రాష్ట్ర అభివృద్ధి కోసం సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ అహర్నిశలు శ్రమిస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. గతంలో పెట్టుబడుల పేరుతో వైసీపీ నేతలు విదేశాల్లో విహారయాత్రలు చేసి ప్రజా ధనం దుర్వినియోగం చేశారే తప్ప. చరాష్ట్రానికి తెచ్చిన పెట్టుబడులు శూన్యమన్నారు. జగన్ తన విధ్వంస పాలనతో సింగపూర్‌తో రాష్టానికి ఉన్న సంబంధాలను దెబ్బతీసినట్లు తెలిపారు. నేడు చంద్రబాబుపై నమ్మకంతో సింగపూర్ ప్రతినిధులు ఏపీలో పెట్టుబడులు, పరిశ్రమలు పెట్టేందుకు పెద్ద ఎత్తున ముందుకొస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ప్రమాణం చేసిన నాటి నుంచి అన్ని దేశాల నుంచి ఏపీకి పరిశ్రమలు క్యూకడుతున్నట్లు తెలిపారు. చంద్రబాబు సింగపూర్ పర్యటనతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు రానున్నట్లు తెలిపారు.

'బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ'

ప్రజాశక్తి-శింగరాయకొండ : శింగరాయకొండలో వైసిపి మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ– మోసం గార్యంటీ కార్యక్రమాని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడూతూ ఎన్నికల సమంయలో చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి ఎస్‌కె.సుల్తాన్, పఠాన్ రియాజ్, పాకనాటి సుబ్బారెడ్డి, కాళహస్తి వెంకారెడ్డి పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుపై అవగాహన

ప్రజాశక్తి- టంగుటూరు : స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఉపాధి హామీ చట్టం ద్వారా ఉద్యాన పంటలు సాగుపై గ్రామ వ్యవసాయ శాఖ సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యావన అధికారి ఎన్.తేజ మాట్లాడుతూ ఉద్యాన పంటలైన పండ్ల తోటలు, కూరగాయలు సాగుకు అందజేస్తున్న రాయితీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు.బి. రమేష్ బాబు. ఎపిఓ. మాచర్ల, ఎఈఓ.యస్‌కె. రామకష్ణ రెడ్డి, యన్ . వేంకటేశ్వర్లు, అన్ని గ్రామాల వ్యవసాయ ఉద్యాన సహాయకులు,పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి-శింగరాయకొండ : మానవ అక్రమ రమాణా పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని శింగరాయకొండ సిఐ సిహెచ్.హజరత్తయ్య తెలిపారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్వంతన సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. తొలుత సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి ఎస్ఐ మహేంద్ర, స్వంతనసేవా సంస్థ డైరెక్టర్ రావినూతల జయకుమార్, టిడిపి నాయకులు బైరపునేని మోహన్‌రావు, సురేష్ పాల్గొన్నారు.

ఉరేసుకొని యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి-దర్శి : అదనపు కట్నపు వేధింపులు తాళలేక ఓ వివాహిత మనస్తాపంతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన దర్శిలోని లంబోయినపల్లి రోడ్‌లో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం...రావులకొల్లు ఐశ్వర్య (20) దర్శికి చెందిన మురళితో గతంలో వివాహమైంది. గత కొంతకాలంగా అదనపు కట్నం తీసుకురావాలని భర్త మురళి ఐశ్వర్యను వేధిస్తున్నాడు. దీంతో కుటుంబ కలహాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో ఐశ్వర్య సోమవారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్ఐ మురళి ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

ముఠా కార్మికుడు మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ : పొగాకు చెక్కులు లారీకి లోడ్ చేస్తున్న సమయంలో ప్రమాద వశాత్తు చెక్కులు మీద పడటంతో ఓ కార్మికుడు మృతిచెందాడు.ఈ ఘటన శింగరాయకొండ మండలం కలికవాయ వద్ద ఉన్న బికె త్రెస్సింగ్ కంపెనీలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో టంగుటూరు మండలం జమ్మలపాలెం గ్రామానికి చెందిన నన్నూరి వెంకటేశ్వర్లు (45) అనే ముఠా కార్మికుడు మృతిచెందాడు.

బావిలోపడి యువకుడు మృతి

ప్రజాశక్తి-కొండపి : నేల బావిలో పడి ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని కోయవారిపాలెం, జాళ్లపాలెం గ్రామాల మధ్య ఉన్న పొలాల్లో ఉన్న నేల బావి వద్ద చోటు చేసుకుంది. గ్రామస్తులు కథనం ప్రకారం.. జరుగుమల్లి మండలం పీరాపురం గ్రామానికి చెందిన మారం రెడ్డి రామకష్ణ (37)కి ఆయన భార్య మధ్య మనస్పర్ధలు రావడంతో విడివిడిగా ఉంటున్నారు. ఈక్రమంలో కోయవారిపాలెం, జాళ్లపాలెం మధ్య ఉన్న పొలాల్లోని నేల బావిలో రామకృష్ణారెడ్డి మృతదేహం పడి ఉంది. మృతుడికి ఈత వచ్చునని, ఆయన మృతి పట్ల గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ విషయం గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బావి నుంచి మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని వైద్యశాలకు తరలించారు.

మద్యం బాటిళ్లు ధ్వంసం

ప్రజాశక్తి- చీమకుర్తి : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో సీజ్ చేసిన 18 కేసుల్లోని 150 మద్యం సీసాలను మంగళవారం పగులగొట్టారు. ఎక్సైజ్ సిఐ ఎం. సుకన్య ఆధ్వర్యంలో సీజ్ చేసిన మద్యం సీసాలను ధ్వంసం చేశారు. సీజ్ చేసిన వాహనాల వేలంలో ఎవరూ పాల్గొనక పోవడంతో వేలాన్ని ఆగస్టు 5న నిర్వహించాలని నిర్ణయించారు.


అభినందనలు తెలుపుతున్న నాయకులు

హరిప్రసాద్‌కు అభినందనలు

ప్రజాశక్తి - మద్దిపాడు

మద్దిపాడు మండలం పెద్ద కొత్తపల్లి పిఎసిఎస్ ఛైర్మన్ మండవ హరిప్రసాద్‌కు టిడిపి మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరావు, జనరల్ సెక్రెటరీ మందపల్లి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. సొసైటీ కార్యాలయంలో డైరెక్టర్‌గా సంధిరెడ్డి రమేష్ రెడ్డి మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారిని మర్యాపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు గట్టినేని అయ్యన్న, దుంపా కష్ణమోహన్ రెడ్డి, నాయకులు నల్లూరి శ్రీనివాసరావు, దుగ్గినేని నరసింహారావు, రాయపాటి శ్రీనివాసరావు, సుబ్బారావు, శివకృష్ణ, దాసరి రమేష్, పోలవర ప్రసాద్, కావూరి విజయ్ రాజుపాల్గొన్నారు.

పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచాలి

- ఇప్పటి వరకు కొన్నది 35శాతం మాత్రమే
- రైతుల వద్ద 65శాతం నిల్వలు ఉన్నాయి
- గ్రామాల్లో పర్యటించిన రైతు నేతలు
- కొనుగోళ్లు పెంచాలన్న వి.కృష్ణయ్య


మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలేటి కృష్ణయ్య

ప్రజాశక్తి - ఇంకొల్లు

హెచ్‌డి నల్లబర్లి పొగాకు సాగుచేసిన రైతుల వద్ద ఇంకా 65శాతంపైగా పొగాకు నిల్వలు పేరుకుపోయి ఉన్నాయని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య అన్నారు. నియోజకవర్గంలోని పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, పంగులూరు మండలంలోని గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. అనంతరం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో మాట్లాడారు. పొగాకు సాగు చేసిన రైతుల వద్ద నుంచి మార్క్‌ఫెడ్‌తోపాటు ఇతర ప్రవేటు కంపెనీలు అన్నీ కలిసి కేవలం 35శాతం పొగాకును కొనుగోలు చేశారని అన్నారు. 40 రోజులుగా పొగాకు కొనుగోలు కేంద్రాల్లో మార్క్‌ఫెడ్ ద్వారా 5 మిలియన్లు మాత్రమే కొనుగోలు చేశారని అన్నారు. ప్రభుత్వం, మార్క్‌ఫెడ్ అధికారులు కొనుగోలు నెమ్మదిగా కొనసాగిస్తూ ఉండటంతో షెడ్యూల్ పేరుతో జాప్యం చేస్తున్నారని అన్నారు. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. దీనికి తోడు ఆగస్టు 20 నాటికి నల్లబర్లి పొగాకు కొనుగోలు పూర్తి చేయాలని ప్రకటించిందని, దీనితో రైతుల్లో ఆందోళన మరింత పెరిగిందని అన్నారు. ఈ ప్రకటన అవకాశంగా తీసుకొని పొగాకు కంపెనీలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. ఉప్పుటూరులో దక్కన్ కంపెనీ రైతుల వద్ద రూ.6,500కు కొనుగోలు చేసిన అనంతరం క్వింటాకు రూ.వెయ్యి నాణ్యత లేదని తగ్గించారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రైవేటు కంపెనీలు పొగాకు పండించిన రైతులను ఎంత ఇబ్బంది పెడుతున్నాయో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చని అన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా 25 మిలియన్ల పొగాకు కొనుగోలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ప్రస్తుతానికి 5మిలియన్ల పొగాకు కొనుగోలు చేయలేదన్నారు. కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతు ఖాతాల్లో డబ్బు జమ చేస్తామని చెప్పారని, అయితే ఇప్పటికీ 40 రోజులైనా రైతుల అకౌంట్లో డబ్బులు పడలేదని రైతులు చెబుతున్నారని అన్నారు. కొనుగోలు చేసిన పొగాకు డబ్బులు ఇప్పటి వరకు జమ చేయకుంటే రైతుల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామని ప్రకటించిందని, రైతుల వద్ద ఉన్న పొగకు పూర్తిగా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు నాణ్యత, షెడ్యూల్ సాకుతో రైతులను తీవ్ర ఇబ్బందులు పెట్టవద్దని కోరారు. పొగాకు రైతులు పండించినదే కావున ప్రభుత్వం మార్క్‌ఫెడ్ అధికారులు ప్రకటించిన ప్రకారం క్వింటా గ్రేడ్లను బట్టి రూ.12వేలు, రూ.9వేలు, రూ.6వేలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని అన్నారు. తేమ శాతం సాకుతో చెక్కులు రిజెక్ట్ చేసి రైతులను ఇబ్బంది పెట్టడం మానుకోవాలని అన్నారు. ప్రైవేటు వ్యాపారుల దందా కొనసాగకుండా ప్రభుత్వం మొత్తం కొనుగోలు చేయాలని అన్నారు. గ్రామాల్లో రైతులు తమ పొగాకు ఎప్పుడు కొనుగోలు చేస్తారా, తమ అప్పులు ఎప్పుడు తీరుతాయో, బాకీలు ఎప్పుడు చెల్లించాలని మనోవేదన చెందుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చివరికాడ వరకు కొనుగోలు చేయకుంటే ప్రజాసంఘాలు, రైతు సంఘం, కౌలు రైతుల ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రం చేస్తామని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రల్లో ప్రభుత్వం సాఫ్ట్‌వేర్‌ను క్వింటాల రూపేన రూపకల్పన చేసిందని, అలా కాకుండా 500 చెక్కులకు రూపకల్పన ప్రతి కొనుగోలు కేంద్రంలో తప్పనిసరిగా చేయాలని కోరారు. కొనుగోలు చేసిన చెక్కులకు డబ్బులు వెంటనే రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి కొండయ్య, రైతు సంఘం నాయకులు వరికూటి శ్రీనివాసరెడ్డి, డేవిడ్, భాను ప్రసాద్ పాల్గొన్నారు.


సీఎస్‌కు మొక్క అందజేస్తున్న ఆర్డీఓ గ్లోరియా

సిఎస్‌ను కలిసిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్లకు విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్‌ను ఆర్టీఒ పి గ్లోరియా, తహశీల్దారు సలీమా మర్యాద పూర్వకంగా కలెక్టరేట్‌లో మంగళవారం కలిశారు. బొకే ఇచ్చి స్వాగతం పలికారు.


మాట్లాడుతున్న చైర్మన్ మించాల సాంబశివరావు

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని 33వ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను అధికారులు సత్వరమే పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు కోరారు. తన ఛాంబర్లో 33వ వార్డుల్లో ప్రజలకు ఎదురవుతున్న విద్యుత్ సమస్యలపై విద్యుత్ అధికారులతో సమీక్షించారు. ప్రతి వార్డులో విద్యుత్ సంబంధిత ఇబ్బందులు పరిష్కరించాలని సూచించారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని తెలిపారు. వీధి లైట్ల పని స్థితి, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ఆధునీకరణ అవసరాలపై చర్చించారు. సమావేశంలో 31వ వార్డ్ కౌన్సిలర్ సల్లూరి సత్యానందం, డిఈ రఘురాం పాల్గొన్నారు.


శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానిస్తున్న నర్సారావుపేట ఎమ్మెల్యే

దర్శకుడు శ్రీనివాస్‌కు సన్మానం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని ఆరెపల్లికి చెందిన దర్శకుడు అచ్చన శ్రీనివాస్ యాదవ్‌ను నర్సరావుపేట ఎంఎల్ఎ చదలవాడ అరవింద్ బాబు మంగళవారం సత్కారించారు. నియోజక వర్గంలోని ఆరెపల్లి పంచాయతి కురప్పాలెంలో నివాసంలో ఉంటున్న శ్రీనివాస యాదవ్ గతంలో 'ఫ్రెండ్స్ కాలనీ'చిత్రానికి దర్శకత్వం వహించారు. అంతకు ముందు ఈవివి సత్యనారాయణ వంటి దర్శకుల వద్ద సహాయ దర్శకుడిగా పనిచేశారు. ప్రస్తుతం సెటిల్మెంట్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో ఒక షెడ్యూల్‌ను చెరుకుపల్లి, నిజాంపట్నం, బాపట్లలో చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎపి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (ఎపి మా) వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ దర్శకుడు దోనేపూడి దిలీప్ రాజా పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో 31న రైతుల జల దీక్ష

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎన్నో ఏళ్ళుగా అద్దేపల్లి నుంచి కనగాల మీదుగా గూడవల్లి, గంగోలులో కలిసే కనగాల అప్లుయెంట్ మురుగు కాలువ తూటికాడ, గుర్రపు డెక్కతో పేరుకుపోయి మురికినీరు వెళ్లే మార్గం లేక రైతులు నష్టపోతున్నారని వైసిపి మండల కన్వీనర్ పడమట శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమస్య దృష్ట్యా ఈనెల 31న రైతు జలదీక్షకు వైసిపి ఇన్‌ఛార్జి అశోక్ బాబు కార్యక్రమం రూపొందించారని తెలిపారు.

లాఠీఛార్జిపై మున్సిపల్ కార్మికుల నిరసన



అద్దంకిలో నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి - అద్దంకి

మున్సిపల్ కార్మికులపై లాఠీ చార్జి చేయటాని నిరసిస్తూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక మస్టర్ పాయింటు వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నెల్లూరులో మున్సిపల్ కార్మికులు తమ సమస్యలపై నిరసనలో భాగంగా గత 14 రోజులుగా సమ్మె చేస్తున్నారని, సమ్మెలో ఉన్న కార్మికులకు అధికారులు పోటీ కార్మికులతో పనిచేయటం అంటే కార్మికుల పొట్ట కొట్టడమేనని అన్నారు. తమ పొట్ట కొట్టొద్దని తోటికార్మికులకు నచ్చజెప్పి వెనక్కి పంపించడాన్ని దృష్టిలో పెట్టుకొని అక్కడున్న అధికారులు పోలీసులు ద్వారా కార్మికులపై లాఠీచార్జి చేయించి కార్మికులను గాయపర్చడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి ఆదం, దాసరి వీరయ్య, ఉసురు పాటి శామ్యూల్, ఎం కోటయ్య, ఎం రమేష్, ఎ రవితేజ, రాఘవయ్య, అలివేలమ్మ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాపట్ల ప్రగతిపై సిఎస్‌కు వినతి


సిఎస్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎంఎల్ఎ నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల ప్రగతికి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్‌కు శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మంగలవారం వినతి పత్రం అందజేశారు. బాపట్లకు వచ్చిన సిఎస్ విజయానంద్‌ను కలెక్టరేట్లో మర్యాద పూర్వకంగా కలిశారు. బాపట్ల అభివృద్ధి ప్రణాళికకు సంబంధించి అనేక అంశాలు వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. వ్యవసాయానికి ఎత్తిపోతల పథకాల ఆవశ్యకత వివరించినట్లు తెలిపారు. పలుచోట్ల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు అంశాన్ని చర్చించినట్లు తెలిపారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న సూర్యలంకను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు అవసరమైన సహకారాన్ని అందజేయాలని కోరినట్లు తెలిపారు. పాండురంగపురం నుండి ఓడరేవు వరకు ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని కర్లపాలెం మండలం కట్టావాద రైతుల ఆందోళనను సిఎస్ దృష్టికి తీసుకెళ్లారు. ట్రాన్స్ ఫార్మర్ లేకపోవడంతో అక్కడి రైతుల ఆందోళన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సముద్ర తీర ప్రాంత గ్రామాల్లో 800 ఎకరాలకు సాగునీరు అందించే కట్టవాద వంట కాలువకు అవసరమైన విద్యుత్ అందించేందుకు సహకరించాలని కోరారు. అటవీ శాఖ సంరక్షణలోని భూమిని పర్యాటక శాఖకు కేటాయించాలని కోరారు. సూర్యలంక పర్యాటక కేంద్రంగా అద్భుతంగా ఆవిష్కృతం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈపాటికే సూర్యలంక అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించిందని తెలిపారు. రూ.97కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తాను చేసిన ప్రతిపాదనలపై సిఎస్ విజయానంద్ సానుకూలంగా స్పందించారని ఎంఎల్ఎ తెలిపారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి రవికుమార్

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి - మేదరమెట్ల

కోరిసపాడు మండలంలోని తిమ్మానపాలెంలో ఆరి వారి ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ కెసి పుల్లయ్య ఫౌండేషన్ సహకారంతో సిఎస్ఆర్ నిధులతో 131 సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మనపాలెం అభివృద్ధికి రూ.1.10 కోట్లు కేటాయించామని తెలిపారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజ్ పనులకు జెడ్పి నిధులు రూ.30 లక్షలు, సిఎస్ఆర్ నిధులు రూ.30 లక్షలు, బీసీ కాలనీకి రూ.50 లక్షలు కేటాయించి పనులు చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కేసి పుల్లయ్య ఫౌండేషన్ సీఈఓ సుధా, తహశీల్దారు జివి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మిని అభినందిస్తున్న సిబ్బంది

ప్రిన్సిపల్‌కు అభినందనలు

ప్రజాశక్తి - యద్ధనపూడి

స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాల నూతన ప్రిన్సిపాల్‌గా డాక్టర్ జె రాజ్యలక్ష్మి విధుల్లో మంగళవారం చేరారు. ఆమె నెల్లూరు జిల్లా అదురుపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాల నుండి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల్లోని విద్యార్థులను తమ పిల్లలుగా భావించి లెక్చరర్లు, సిబ్బంది సహకారంతో ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. పాఠశాల లెక్చరర్లు, సిబ్బంది ఆమెను అభినందించారు. కార్యక్రమంలో లెక్చరర్ వరలక్ష్మి, ఎన్ రాధ, చెంచు లక్ష్మి, పూర్ణభవాని, ఎస్ సరిత పాల్గొన్నారు.

హెచ్ఎం, జూనియర్ అసిస్టెంట్లకు

షోకాజ్ నోటీసులు ఇవ్వండి

ఎంఈవోలకు బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి ఆదేశం

మధ్యాహ్న భోజన పథకం అవకతవకలపై ఆగ్రహం



రికార్డులు పరిశీలిస్తున్న పద్మావతి

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం బిఎస్ఎన్ జడ్పీ పాఠశాలలోఓ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో రికార్డులు అమలు, మెనూ పాటించటంలో, నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి ఎంఈవోలకు ఆదేశించారు. మంగళవారం రాజుపాలెం, కొత్తపట్నం హైస్కూల్‌లో ఆకస్మిక తనిఖీ చేశారు. రాజుపాలెం హైస్కూల్‌లో ప్రహరీ గోడ లేదని ఎస్ఎంసి చైర్మన్ ఉపాధ్యాయులు ఆమె దృష్టికి తేవడంతో జిల్లా కలెక్టర్, డీఈవో దృష్టికి తీసుకెళ్తామన్నారు. పాఠశాలకు 100 మీటర్ల లోపు పొగాకు సంబంధించిన పదార్థాలు అమ్మరాదని, అమ్మిన వారిపై చర్య తీసుకోవాలని ఎస్సైను ఆదేశించారు. యువశక్తి, ప్రహరీ క్లబ్ కమిటీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొత్తపట్నం హై స్కూల్ హెచ్ఎం తాళాలు తీసుకుని వెళ్లడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకానికి రికార్డులులో సంతకాలు లేకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. స్టాక్ రూమును పరిశీలించగా 325 కేజీలు బియ్యం తగ్గినట్లు మెనూలో రాగి జావా పెట్టకపోవడం గుర్తించారు. దీనికి తోడు జావా బదులు గత నాలుగు రోజుల క్రితం చేసిన రాగి లడ్డు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం పరిచారు. గుడ్లు రిజిస్టర్లు పరిశీలించగా టేకెన్ మీల్‌లో ఒక సంఖ్య కుకింగ్ ఏజెన్సీకి ఇవ్వడం మరొక సంఖ్య ఉండడం పట్ల రికార్డులను డిప్యూటీ డిఇఓ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. దీనిపై ఒంగోలు ఉపవిద్యాశాఖ అధికారి చంద్రమౌలేశ్వరరావుతో ఫోన్లో మాట్లాడి పై విషయాలను తెలిపి రెండు రోజుల్లో పాఠశాలను సందర్శించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాలలో కోడిగుడ్లు అసలు లేవని, ఈరోజు 500 కోడిగుడ్లు బయట కొనుక్కొచ్చామని చెప్పడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. 500 కోడిగుడ్లు కొన్న బిల్లును చూపించాలని కోరగా కాగితం మీద రాసుకొచ్చిన పేపర్‌ను చూపించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాలల్లో లోపాలను వారికి స్పష్టంగా వివరించడం జరిగింది. ఈ పాఠశాలకు సంబంధించి నాలుగు పోక్సో కేసులు ఉన్నాయని, రెండు నెలల గర్భిణి అయిన విద్యార్థి ఉందని ఆమె తెలపడంతో ఉపాధ్యాయులు కంగుతిన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు టీచర్స్ లేరని ఆమె దృష్టికి తీసుకుని వచ్చారు. సమస్యలతో కూడిన అర్జీని విద్యార్థులు అందజేశారు. పద్మావతి స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి చిన్న పిల్లలపై కేసులను ఆరాధించారు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కమిషన్ మరో సభ్యురాలు నీలిమ, జిల్లా లీగల్ ప్రొబేషన్ అధికారి రత్న ప్రసాద్ ఎంఈఓ-1 తులసి కుమారి, ఎంఈఓ-2 పద్మావతి, సమగ్ర శిక్ష సీఎంఓ సోనీ రూతు, రాజుపాలెం హైస్కూల్ హెచ్ఎం డి.రాజేష్, ఎస్ఎంసి చైర్మన్ మణికుమార్, ఎంపీటీసీ కోటేశ్వరరావు ప్రైమరీ స్కూల్ హెచ్ఎం జగన్నాథరావు, హై స్కూల్ స్టాఫ్ సెక్రెటరీ హరిబాబు, ఇన్చార్జి హెచ్ఎం దేవకపమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న చీఫ్ సెక్రటరీ విజయానంద్

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు

ఏపి చీఫ్ సెక్రటరీ విజయానంద్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. బాపట్ల జిల్లాలో ఆర్‌డిఎస్ఎస్ పథకం కింద నూతనంగా ఏర్పాటు చేసిన ఫీడర్లు, బ్రేకర్ల నిర్వహణ పనులను పరిశీలించారు. తొలుత సూర్యలంక రోడ్డులోని 33/11 కె.విబాపట్ల టౌన్-1 విద్యుత్ ఉప కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. స్మార్ట్ మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, మైక్రో కంట్రోలర్ల పనుల పురోగతిపై ఆయన విద్యుత్ శాఖ అధికారులను ఆరా తీశారు. చల్లారెడ్డిపాలెం నుంచి రామన్నపేట వరకు 33 కెవి ఫీడర్ పనులను ఆయన పరిశీలించారు. పనుల పురోగతిపై ఆరా తీశారు. 6.5 కిలోమీటర్లు ఫీడర్ పనులకు రూ.75 లక్షలు ఖర్చు చేసినట్లు కె.విజయనంద్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఏపీసీపీడీసీఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి, జిల్లా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్సీ ఆంజనేయులు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, విద్యుత్ శాఖ ఈఈలు, డీఈలు, ఎఈలు పాల్గొన్నారు.

పేదలందరికీ వ్యవసాయ భూమి ఇవ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు జాలా అంజయ్య



మాట్లాడుతున్న జాలా అంజయ్య

ప్రజాశక్తి-పామూరు

ప్రతి కుటుంబానికీ వ్యవసాయ భూమి, ఇంటి స్థలం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సీనియర్ నాయకులు జాలా అంజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆరో మహాసభ యుటిఎఫ్ కార్యాలయంలో బి.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాల అంజయ్య మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతం రైతులకు ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు భూమి ఇచ్చే, ప్రభుత్వము సబ్సిడీ లోన్లు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇచ్చి పని కల్పించాలని, ఉపాధి పనిలో కూలీలకు అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆస్తులను తక్కువ ధరకు విదేశీయులకు అమ్ముతున్నారని ఆరోపించారు. నరేంద్రమోడీ అడుగుజాడల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నడుస్తుందని అన్నాడు. స్మార్ట్ మీటర్లు పెడితే వెంటనే తొలగించాలని, ప్రజలందరూ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. మహాసభకు ముందుగా జెండాను జయరావు ఎగురవేశారు. పుచ్చలపల్లి సుందరయ్య, కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానంద చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కె.మాల్యాద్రి, కె.శంకర్, యాట వీరనారాయణ, ఖాదర్ ఉన్నిష, పద్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'గుడ్ టచ్, బ్యాడ్ టచ్'పై అవగాహన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా : జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు మంగళవారం జిల్లా పోలీస్ అధికారులు, శక్తి బందాలు సంయుక్తంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్‌పి తుషార్ డూడి ఆదేశాల మేరకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి, సైబర్ నేరాల గురించి, శక్తి యాప్ ఉపయోగాల గురించి, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి, మహిళా సంబంధిత చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికలపై అసభ్యకరంగా ప్రవర్తించే వారి నుండి రక్షణ కల్పించాలంటే ఏది గుడ్ టచ్, ఏది బ్యాడ్ టచ్ అనే దాని గురించి బాలికలకు అవగాహన కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్ వినియోగించడం వలన శారీరక, మానసిక ఆరోగ్యంపై చూపే దుష్ప్రభావాలు, భవిష్యత్తుపై వాటి ప్రభావం గురించి వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు తక్షణ సహాయం పొందే సాధనంగా శక్తి యాప్ గురించి వివరించారు.

'సూపర్ సిక్స్' అమలులో ప్రభుత్వం విఫలం

జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

దొనకొండలో 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ'



మాట్లాడుతున్న బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-దొనకొండ

ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు చేతులెత్తేసిందంటూ జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. దొనకొండలో మంగళవారం బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం పొదిలి రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయటంలో తెలుగు ప్రజలను మోసం చేశారని ఆమె అన్నారు. ఈవియంలు ట్యాంపరింగ్‌తో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. దర్శి శాసన సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మోసపు మాటలతో గద్దె ఎక్కి ఇప్పుడు పథకాలు అమలు చేయటంలో విఫలమయ్యారన్నారు. ఆయనకు మోసం చేయటంలో వెన్నతో పెట్టిన విద్య అన్నారు. 30 వేల మంది ఆడపడుచులు అదృశ్యం అయ్యారని ఆరోపించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు అధికారంలో ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. ఆగష్టు 15 నుంచి మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పిస్తామని ఆ ప్రయాణం జిల్లా వరకే అంటూ నిబంధనలు పెట్టారన్నారు. కార్యకర్తలు అధైర్య పడకుండా ముందుకు సాగాలన్నారు. బూచేపల్లి కుటుంబం కార్యకర్తలకు అండగా ఉండటం మొదటి నుంచి మాకు ఆనవాయితీగా వస్తుందన్నారు. అర్ధరాత్రి అయినా ఫోన్ చేస్తే స్పందించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, గుంటు జాకోబు, గుంటు పోలయ్య, ఇండ్ల శ్రీను, పులిమి శివ, ప్రసాద్, సైరాబాను, కాలూరి రమణయ్య, బత్తుల సుబ్బయ్య, ముజాయిద్, షేక్.రసూల్, తమ్మనేని సుబ్బారెడ్డి, పత్తికొండ సుబ్బయ్య, ఐలూరి శ్రీనివాసరెడ్డి, పాతకోట కోటిరెడ్డి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దిపాడు జడ్పీటీసీ ఉపఎన్నిక నిర్వహించాలి

రాష్ట్ర ఎన్నికల సంఘానికి వీరభద్రాచారి లేఖ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గత రెండేళ్లుగా ఖాళీగా ఉన్న మద్దిపాడు జడ్పీటీసీ పదవికి ప్రస్తుత ఉప ఎన్నికల షెడ్యూల్‌లోనే ఉపఎన్నిక నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ స్వరాజ్య సాధన సమితి అధ్యక్షులు జి.వీరభద్రాచారి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్‌ను లేఖ ద్వారా కోరారు. స్థానిక సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధి పదవి మరణం లేదా ఏ ఇతర కారణం ద్వారా ఖాళీ ఏర్పడితే ఆరు మాసాల్లో మరలా ఎన్నికలు నిర్వహించి ఆ ఖాళీని భర్తీ చేయాలని ఎన్నికల నిబంధనలు చెబుతున్నాయన్నారు. మద్దిపాడు జడ్పీటీసీ సభ్యులు రెండు సంవత్సరం క్రితం మరణిస్తే ఉప ఎన్నిక నిర్వహణ చేపట్టని ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం భాద్యత రాహిత్యం స్పష్టం అవుతుందన్నారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే విజయ కుమార్ చర్యలు తీసుకోవాలని కోరారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమాచార హక్కు చట్టం 2005పై ఉద్యోగులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన్న ఓబులేసు సూచించారు. కలెక్టర్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డిఆర్ఓ మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతలు, సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులకు ఏ విధంగా సహాయపడాలో తెలియచేసారు. బాపట్ల సమాచార హక్కు ప్రచార ఐక్య వేదిక నాయకులు ఏ. బాలాజీ రెడ్డి పట్టు పరిశ్రమ శాఖ ఉద్యోగులకు సమాచార హక్కు చట్టం, 2005, అందులోని 6 విభాగాలు, 31 ఉప విభాగాలపై విశదీకరించారు. ఉద్యోగుల అనుమానాలను నివృత్తి చేశారు. జిల్లా పట్టు పరిశ్రమ అధికారి డాక్టర్ పి. సుజయ్ కుమార్ మాట్లాడుతూ సాధారణ పౌరుడిగా సమాచార హక్కు చట్టంపై ప్రతి ఉద్యోగి తెలుసుకోవలసి ఉందన్నారు.

31న కమలా షాపింగ్ మాల్ ప్రారంభం

ప్రారంభోత్సవానికి హాజరుకానున్న సినీనటి పాయల్



ప్రారంభానికి సిద్ధమైన మాల్

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని ఎస్వీకేపీ డిగ్రీ కళాశాల రోడ్డులో నూతనంగా కమలా షాపింగ్ మాల్‌ను ఈ నెల 31వ తేదీన మార్కాపురం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కీర్తిశేషులు పెనుగొండ సాంబారావు (పిఎస్ఆర్) కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. ప్రముఖ సినీ నటి పాయల్ రాజ్‌పుత్ ప్రారంభోత్సవానికి హాజరుకానున్నట్లు పెనుగొండ సాంబారావు కుమారుడు పెనుగొండ కేశవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించబోయే కమలా షాపింగ్ మాల్‌లో ఉమెన్స్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్, శారీస్ అన్ని వర్గాలకు, అన్ని వయస్సుల వారికి అతి తక్కువ ధరలలోనే అన్ని రకాల వస్త్రాలను అందించనున్నట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా తమ కుటుంబ సభ్యుల వ్యాపారాలను, విద్య, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఆదరించి ఆశీర్వదిస్తున్న మార్కాపురం ప్రాంత కస్టమర్ దేవుళ్లు కీర్తిశేషులు పెనుగొండ సాంబారావు, పెనుగొండ కేశవరావు, పెనుగొండ పవన్‌కుమార్ తదితరుల కుటుంబ ఆత్మీయ శ్రేయోభిలాషులు, ఆత్మీయ బంధువులు కమలా షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఈ సమాచారాన్ని తమ ఆహ్వానంగా భావించి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పెనుగొండ కేశవరావు, పెనుగొండ పవన్‌కుమార్ కోరారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్

స్థానిక పీఎం శ్రీ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం పలు రకాల పోటీలు నిర్వహించారు. పాఠశాలను ఏర్పాటు చేసి ఐదేళ్ళు పూర్తయిన సందర్భంగా ఐదేళ్ల వార్షికోత్సవంలో భాగంగా ఈ పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాజాల కొండారెడ్డి మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలలలో అత్యుత్తమ బోధనా సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. పీఎం శ్రీ పాఠశాలలలో విద్యార్థులలో సాంకేతిక అభివృద్ధి, వృత్తి శిక్షణ, కెరీర్ గైడెన్స్, నైపుణ్యాల పెంపుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం శ్రీనివాస్, సిఆర్పి సతీష్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సిఐ మల్లిఖార్జునరావు

యువతిని రక్షించిన పోలీసులు

ప్రజాశక్తి - మెదరమెట్ల

ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడానికి వీలు లేదని కుటుంబీకులు అన్నారని సూసైడ్ నోట్ రాసి ఇంట్లో పెట్టి వేరే ప్రదేశంలో ఆత్మహత్య చేసుకోవాలని వెళ్లిన యువతిని రక్షించి కుటుంబీకులకు పోలీసులు అప్పగించారు. మేదరమెట్ల గ్రామానికి చెందిన 25ఏళ్ల యువతి తను ప్రేమించిన వ్యక్తిని వివాహం చేసుకోవడానికి వీలు లేదని కుటుంబీకులు అనడంతో సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకోవటానికి విజయవాడ వెళ్లిన యువతిని ఎస్ఐ మహమ్మద్ రఫీ పట్టుకొని మేదరమెట్ల తీసుకుని వచ్చి అద్దంకి రూరల్ సీఐ డి మల్లికార్జునరావు నేతృత్వంలో యువతికి కౌన్సిలింగ్ ఇచ్చి మంగళవారం కుటుంబీకులకు అప్పజెప్పారు. ఫిర్యాదు ఇచ్చిన వెంటనే సిసి కెమెరాల ఆధారంగా ఆ యువతిని పట్టుకొని కుటుంబీకుల అప్ప చెప్పిన పోలీసు సిబ్బందిని డిఎస్పి మొయిన్, ఎస్పీ తుషార్ డూడి అభినందనలు తెలిపారు.



మాట్లాడుతున్న సిఐ సుబ్బరాజు

విద్యార్థులు కష్టపడి చదవాలి

ప్రజాశక్తి - అద్దంకి

విద్యార్థులు కష్టం పడి ఇష్టంగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సిఐ ఎ సుబ్బరాజు అన్నారు. మండలంలోని తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో విద్యాథినీ, విద్యార్థులకు సమాజ స్థితిగతులు, శక్తి యాప్ ఉపయోగాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంట్యాల గంగాధర్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపవద్దని చెప్పారు. ప్రమాదాలు జరిగితే కుటుంబాలు కోలుకోలేని పరిస్థితిలో ఉంటాయని అన్నారు. ఒక్క ప్రమాదం రెండు కుటుంబాలను వీధిన పడేసే అవకాశం ఉందన్నారు. మారకద్రవ్యాలు గురించి అవగాహన పెంచుకోవాలని చెప్పారు. మద్యం, గంజాయి, ఇతర మారక ద్రవ్యాల వాడుతున్నట్లు తెలిసిన, అమ్మకాలు జరుపుతున్నట్లు తెలిసినా తమకు సమాచారం అందించాలని కోరారు.

31న ఉపకరణాల నిర్ధారణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు



ఎంఇఒ నీలం దేవరాజ్

సమగ్ర శిక్ష, కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం (అలంకో) సంయుక్తంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లల ఉపకారణాల నిర్ధారణ శిబిరం కొల్లూరులోని ఎంపిపిఎస్ బిఎఫ్ఎస్ నందు ఈనెల 31న నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ నీలం దేవరాజ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 18ఏళ్లలోపు విద్యార్థులు ఆధార్, రేషన్, సదరం సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని హాజరు కావాలని కొల్లూరు ఎంఈఓ వి జ్ఞానజ్యోతి తెలిపారు. భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు, అమృతలూరు, చుండూరు మండలాల్లోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పొగాకు రైతులు తేమ పరిశీలించుకోవాలి



పొగాకు పరిశీలిస్తున్న ఎడిఎ డి ప్రవీణ

ప్రజాశక్తి - కారంచేడు

పొగాకు అమ్ముకునే రైతులు తేమ శాతాన్ని పరిశీలించుకొని వెళ్లాలని ఎడిఎ డి ప్రవీణ చెప్పారు. మండలంలోని దగ్గుబాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె, ఎఒ నాగరాజు మాట్లాడారు. పొగాకు రైతులు తేమ శాతం 20 కంటే తక్కువ ఉండాలని చెప్పారు. పొగాకు బేలు 25కేజీల నుంచి 150 కేజీల్లోపు ఉంచుకోవాలని తెలిపారు. వ్యవసాయంలో రైతులు పచ్చి రొట్ట ఎరువుల ప్రాముఖ్యత గుర్తించాలని తెలిపారు.

రేపల్లె : ఖరీఫ్ సీజన్లో వరి పంటకు అధిక మోతాదులో ఎరువులు వాడటం వల్ల దిగుబడులు గణనీయంగా తగ్గిపోతాయని ఎడిఎ అద్దేపల్లి లక్ష్మి రైతులకు సూచించారు. మండలంలోని కారుమూరు, రేపల్లె అర్బన్‌లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రసాయన ఎరువులు తగ్గించి పశువుల ఎరువులు, పచ్చిరొట్టలతో పంటలు అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఎఒ ఎ మహేష్ బాబు మాట్లాడుతూ వరి పంటకు ప్రధానమంత్రి ఫసల్ బీమా క్రింద రైతు రూ.800 చెల్లిస్తే రూ.4లక్షల భీమ వర్తిస్తుందని తెలిపారు. కౌలు రైతులు గుర్తింపు కార్డుకు స్థానిక విఆర్ఒలను కలవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి గుడి రమాదేవి, అంకా సుబ్బారావు, ఎఇఒ సుమంత్, విఎఎ యశ్విని, ఎంపీఈఒ ప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రేపల్లె ఎడిఎ ఎ లక్ష్మి

కొల్లూరు : మండలంలోని రావికంపాడు, క్రాప గ్రామాల్లో ఎఒ వి నరేంద్రబాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో వెద పద్ధతిలో నాటిన వరి పంట పరిశీలించారు. గ్రామంలోని కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు అందించారు. కౌలు రైతులు అందుబాటులో ఉన్న రైతు సేవా కేంద్రాలను సంప్రదించి సిసిఆర్సి గుర్తింపు కార్డులు పొంది జిఎల్జి గ్రూపులుగా ఏర్పడాలని చెప్పారు. బ్యాంకుల నుండి రుణాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ ఎం ప్రభాకరరావు, బిఎల్ వంశి, సాంబ నాయక్, కెఆర్ మాధురి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొల్లూరు ఎఒ నరేంద్రబాబు

హెక్టారుకు రూ.24 వేలు రాయితీ



మాట్లాడుతున్న వేటపాలెం ఎఒ సరిత

ప్రజాశక్తి - వేటపాలెం

కూరగాయల సాగుకు సెక్టర్‌కు రూ.24 వేలు సబ్సిడీ అందజేస్తున్నట్లు హార్టికల్చర్ ఎఓ పి అలేఖ్య తెలిపారు. మండలంలోని పుల్లరిపాలెం, పందిళ్ల పల్లిలో పోలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ ఎం సరిత మాట్లాడారు. వరిలో కలుపు నివారణ పైవగాహన కల్పించారు. సరైన, నాన్యమైన వరి విత్తనాలు ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతులు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని చెప్పారు. ఎస్‌సిలకు స్పింక్లర్స్‌కు పూర్తి సబ్సిడీ, రైతులకు 5 ఎకరాలు తక్కువ పొలం ఉన్న వారికి 90శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ మున్నంగి జస్వంత్ ఇశ్రా, ఎం గోపికృష్ణ పాల్గొన్నారు.

బట్టిప్రోలు : మండలంలోని అద్దేపల్లి, ఐలవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ బి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ వెద పద్దతిన వరి సాగు చేపట్టిన రైతులకు సూచనలు చేశారు. యూరియా, డిఏపి వంటి పోషకాలు సకాలంలో అందించాలని చెప్పారు. దీని ద్వారా నత్రజని, భాస్వరం పోషక లోపాలు రాకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ కె లక్ష్మీ ప్రసన్న, విఎఎలు మహేంద్ర ప్రవీణ్, ఎంపీఈఓ భార్గవి పాల్గొన్నారు.



ఐలవరంలో రైతులతో మాట్లాడుతున్న అధికారులు



మాట్లాడుతున్న డాక్టర్ యామిని ప్రియాంక

ప్రతి విద్యార్థీ పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

ఆరోగ్యంగా జీవించాలంటే మంచి పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని డాక్టర్ యామిని ప్రియాంక తెలిపారు. స్థానిక శ్రీ చైతన్య పాఠశాల్లో న్యూట్రిషన్ విత్ గ్రాండ్ పేరెంట్స్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలున్న ఆహారం తీసుకోవడం వల్ల వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యం కాపాడుకోవచ్చని అన్నారు. శారీరకంగా, మానసికంగా మంచి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. కార్యక్రమంలో ఎజిఎం మురళీకృష్ణ, ఆర్ఐ రాజేష్, ప్రిన్సిపాల్ రామాంజనేయులు, ప్రీ ప్రైమరీ విభాగ అధిపతి గిరిజాలక్ష్మి పాల్గొన్నారు.



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న దృశ్యం

క్షయ బాధితులకు పౌష్టికాహారం

ప్రజాశక్తి - అద్దంకి

క్షయ వ్యాధి బాధితులకు పౌష్టికాహారం అందించేందుకు దాతలు ముందుకు రావాలని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ వాహిలా చౌదరి అన్నారు. పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో టిబి యూనిట్ పరిధిలోని క్షయ వ్యాధి బాధితులకు కలెక్టర్ జె వెంకట మురళి క్యూట్ రూట్ ఫౌండేషన్‌కు ప్రొఫెసర్ అసిస్టెంట్ చైర్మన్ స్నేహ అగర్వాల్ సౌజన్యంతో 200 మందికి పైగా పౌష్టికాహారం కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్లు పి వెంకట కిరణ్, తేజస్వి, అనిత జ్యోతి, ప్రదీప్ కుమార్, సిహెచ్‌సి హెచ్‌డిఎస్ కమిటీ సభ్యులు ధర్మవరపు నాగేశ్వరరావు, పిపిఎం కో ఆర్డినేటర్ బి కార్తీక్ పాల్గొన్నారు.

నిజాయతీ చాటిన జీఆర్పీ కానిస్టేబుల్

- హ్యాండ్ బ్యాగ్ మర్చిపోయిన ప్రయాణికురాలు
- రైలు బోగిలో బ్యాగును గుర్తించి మహిళకు అందజేత
- కానిస్టేబుల్ విధులపై అధికారుల ప్రశంసలు

ప్రజాశక్తి - చీరాల

రైల్వే జిఆర్‌పి కానిస్టేబుల్ విధి నిర్వహణలో నిజాయితీ చాటుకొని ఉన్నత అధికారులు ప్రశంసలు పొందుకున్నారు. సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో సికింద్రాబాద్ నుంచి తెనాలి వెళ్తున్న మహిళా ప్రయాణికురాలు తెనాలిలో దిగిన తర్వాత తన బ్యాగ్ రైలులోనే మర్చిపోయిన విషయం గుర్తించి అక్కడ రైల్వే స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆ విషయాన్ని హెడ్ కానిస్టేబుల్ నరసింహారావు ద్వారా జిఆర్పీ ఎస్ఐ వెంకటాద్రికి తెలియజేయగా వెంటనే అప్రమత్తమైన ఎస్ఐ చీరాల రైల్వే స్టేషన్‌లో విధుల్లో ఉన్న కానిస్టేబుల్ తేళ్ల శేషయ్యకు సమాచారం అందజేశాడు. స్పందించిన శేషయ్య సంబంధిత ఎం1 బోగీలోని సీటు వద్దకు వెళ్లి బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నాడు. బ్యాగ్‌లో బంగారు ఆభరణాలు, రూ.5వేల నగదు, ఎటిఎం, క్రెడిట్ కార్డులు, ఆధార్ కార్డు, ఇంటి తాళాలు ఉన్నట్లు గుర్తించారు. ఆ వస్తువులను జాగ్రత్తగా భద్రపరిచాడు.



ప్రయాణికురాలికి బ్యాగు అందజేస్తున్న శేషయ్య


బాధిత ప్రయాణికురాలును చీరాల జీఆర్పీ స్టేషనుకు పిలిపించారు. ఆమెకు బ్యాగ్‌లోని వస్తువుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితురాలి వివరాలు నిర్ధారించుకున్న అనంతరం ఆమె బ్యాగును ఆమెకు అప్పగించారు. బ్యాగ్ సురక్షితంగా తిరిగి అందించిన కానిస్టేబుల్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. తన ఫోన్‌కాల్‌కు వెంటనే స్పందించిన ఎస్ఐ, ట్రైన్ నుంచి బ్యాగ్‌ను క్షేమంగా రికవర్ చేసిన శేషయ్య విధినిర్వాహణ తీరుపట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీఆర్పీ ఎస్ఐ వేంకటాద్రి కానిస్టేబుల్ శేషయ్యను అభినందించారు.

సొసైటీలో జరిగిన అవినీతిని వెలికితీస్తా : ఛైర్మన్

ప్రమాణ స్వీకార సభలో సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మానంద స్వామి

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని జాగర్లమూడి వారిపాలెం సాహకార వ్యవసాయ పరపతి సంఘంలో గతంలో జరిగిన అవినీతిని వెలికి తీస్తానని, రైతులందరికీ న్యాయం జరిగేటట్లు చేస్తానని సొసైటీ పాలకవర్గ అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేసిన అల్లంనేని బ్రహ్మానంద స్వామి అన్నారు. సొసైటీలో గతంలో రూ.2కోట్లకు పైగా అవినీతి జరిగిందని, దీనివలన రైతులకు సకాలంలో పంట రుణాలు ఇవ్వలేదని అన్నారు. దీనివలన రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పారు. పంచాయతీలో జరిగిన అవినీతిపై విచారణ చేయించి అవినీతిని వెలికి తీసి, సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. సొసైటీ పరిధిలో ముప్పవరం, జాగర్లమూడి వారి పాలెం, రేణింగవరం, కస్యాపురం గ్రామాలు ఉన్నాయని తెలిపారు.


సొసైటీ అధ్యక్షునిగా బాధ్యతలు తీసుకుంటున్న అల్లంనేని బ్రహ్మానంద స్వామి

ఆయా గ్రామాల రైతాంగ పంటలను నిల్వ చేసుకునేందుకు గోడౌన్ అవసరం ఉందన్నారు. ఈ విషయమై మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఇప్పటికీ మాట్లాడానని అన్నారు. అందుకు ఆయన అనుమతించారని అన్నారు. త్వరలోనే గోడౌన్ నిర్మాణం చేపడతామని చెప్పారు. తనకు ఎంతో విలువైన బాధ్యత ఇచ్చి, రైతులకు సేవ చేసే అవకాశం కల్పించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు, తెలుగుదేశం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అధ్యక్షులుగా ప్రమాణం చేశారు. ఆయనతోపాటు దూళ్ళిపాళ్ళ ప్రసన్నాంజనేయులు, మట్టకొయ్య బ్రహ్మయ్యలు ప్రమాణ స్వీకారం చేశారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, సీనియర్ నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, తాటిచిన సుబ్బారావు, కర్రీ వెంకట సుబ్బారావు, గుర్రం ఆదిశేఖర్, గరిమిడి జగన్మోహనరావు, కుక్క పల్లి ఆంజనేయులు, అమర్తపూడి ఏసోబు, ఉన్నం రవి, బోరెడ్డి ఓబులురెడ్డి, వలపర్ల సుబ్బారావు పాల్గొన్నారు.


కంకరలేచిన పోతినేనివారిపాలెం రహదారి

ఆ రోడ్డుపై ప్రయాణం కష్టం

ప్రజాశక్తి - కారంచేడు

ఈ ఫోటోలో కనిపిస్తున్న రోడ్డు సాధారణ గ్రామీణ రోడ్డు కాదు. చిన్న గల్లీ రోడ్డు కూడా కాదు. రోడ్లు భవనాల శాఖ పరిధిలోని ప్రధాన రహదారి. ఈ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే రెండేళ్ల కాలంగా ప్రయాణికులు నరకం కనిపిస్తున్న పరిస్థితి. చీరాల దండుబాట నుంచి కారంచేడు మండలంలోని స్వర్ణ మీదుగా దగ్గుబాడు వద్ద పాత మద్రాసు రోడ్డు వరకు ఈ రహదారి ఉంటుంది. గత రెండేళ్లుగా స్వర్ణ గ్రామం శివారు నుంచి నుంచి పోతినివారిపాలెం వరకు 5 కిలోమీటర్లు రోడ్డు ధ్వంసమైంది. అయితే గత ప్రభుత్వంలో ఈ రోడ్డుపై సన్నని గులకరాళ్లు పరిచి మమ అనిపించారు. ఈ రోడ్డు ఆర్ అండ్ బి పరిధిలో ఉంది. ఈ రోడ్డు కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైంది. ఆ రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రజలు భయపడుతున్నారు. గత రెండేళ్లుగా ప్రతిరోజు ఈ రోడ్డుపై ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి తీవ్ర గాయాలైన సందర్భాలు ఉన్నాయి. పోతినివారిపాలెం సర్పంచి శ్రీనివాసరావు మండల పరిషత్ సమావేశంలో అనేకసార్లు ఈ రోడ్డు బాగు చేయించాలని అధికారుల దృష్టికి తెచ్చారు. మండలంలో వివిధ గ్రామాలను కలిపే ఈ రోడ్డు చీరాల నుంచి స్వర్ణ మీదుగా కేశవరప్పా డు, ఇంకొల్లు వెళ్లడానికి అనువుగా ఉంటుంది. తిమ్మిడితపాడు మీదుగా పూసపాడు వెళ్లడానికి ఈ రోడ్డే ప్రధాన రహదారి. నిత్యం వందలాది మంది ప్రయాణిస్తుంటారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ రోడ్డు బాగు చేయించి ప్రజలకు ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.


మాట్లాడుతున్న యద్దనపూడి ఎఒ కుమారి

ప్రత్యామ్నాయ పంటలు వెయ్యాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరం, సురవరపుపల్లి గ్రామాల్లో పొలంపిస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎఒ కుమారి మాట్లాడుతూ పొగాకుకు ప్రత్యామ్నాయంగా ప్రత్తి, మొక్కజొన్న, పప్పు ధాన్యపు పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. పంటల భీమా ప్రీమియం ఈనెల 31 లోపు చెల్లించాలని చెప్పారు. పొగాకు కొనుగోలు కేంద్రాలకు తీసుకు వెళ్ళే రైతులు మంచిగా గ్రేడింగ్ చేసుకొని తీసుకువెళ్లాలని తెలిపారు. 20శాతంలోపు తేమ ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో వివిఎ సీమా, రైతులు కోయ సతీష్, వంశీ, వాసుబాబు, దొప్పలపూడి, సుబ్బారావు వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అద్దంకి ఉద్యాన అధికారిణి ఎస్ దీప్తి

అద్దంకి : మల్లె తోటల్లో సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఉద్యాన అధికారిణి ఎస్ దీప్తి సూచించారు. మండలంలోని పేరాయపాలెం, మోదేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మల్లె తోటల్లో మొగ్గ తొలుచు పురుగు గమనించామని తెలిపారు. థయోమి థాగ్జామ్ 1.5 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఎడిఎ బి ఎర్రాయం మాట్లాడుతూ వరి పంటకు భీమా పథకం వర్తిస్తుందని తెలిపారు. రైతులు ఎకరాకు రూ.800 చెల్లించి భీమా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ, విఎఎలు పృథ్వి సాయి, రామకృష్ణ, వీరయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంకొల్లు : నల్లబర్లి పొగాకు సాగు చేసిన రైతులు తమకు గ్రామాల్లో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం తమ పొగాకు కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని ఎఒ మేరెమ్మ అన్నారు. మండలంలోని పూసపాడు, హనుమోజిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

వీరబ్రహ్మేంద్ర వార్షికోత్సవం

ప్రజాశక్తి - యద్దనపూడి

గ్రామంలోని పోతులూరి వీరబ్రహ్మేందరస్వామి దేవాలయం 59వ వార్షికోత్సవం మంగళవారం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు.

సెయింట్ ఆన్స్ విద్యార్థికి గోల్డ్‌మెడల్

ప్రజాశక్తి - వేటపాలెం


విద్యార్థులతో కళాశాల యాజమాన్య అధ్యాపక బృందం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ బిటెక్ విద్యార్థులు జాతీయ స్థాయి తెక్వాండో పోటీల్లో బంగారు, కాంస్య పతకాలు సాధించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. ఇటీవల విజయవాడలోని కానూరు చెన్నపట్టు రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరిగిన 10వ జాతీయ స్థాయి ఒపెన్ క్యైరుగి అండ్ పుమ్‌సి తెక్వాండో చాంపియన్‌షిప్ పోటీల్లో వివిధ కేటగిరిల్లో బంగారు, రెండు కాంస్య పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు తెలిపారు. పోటీల్లో సైబర్ సెక్యూరిటి విభాగం 4వ సంవత్సరం విద్యార్థి ఎస్‌కె షహిద్ ఒవర్ వెయిట్ కేటగిరిలో బంగారు పతకం, బి మణిదీప్ అండర్ 54 కెజి విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. సిఎస్‌సి విద్యార్థి పి భానురేఖ అండర్ 59 కేటగిరిలో కాంస్య పతకం సాధించినట్లు పిడి అన్నం శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులను అభినందించారు. సిఎస్ఇ హెచ్ఒడి పి హరిణి, సిఎస్ఇ సైబర్ సెక్యూరిటి హెచ్ఒడి ఎస్ ఇంద్రనీల్, డైరెక్టర్ సి సుబ్బారావు, మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి పాల్గొన్నారు.

వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని పందిళ్ళపల్లి ఉన్నత పాఠశాల్లో 6, 8వ తరగతులు చదువుచున్న కోడూరు సిరి, తమ్ముడు పూర్ణచంద్రరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని పుల్లరిపాలెం పంచాయితీ రామచంద్రాపురం నుండి మోటార్ సైకిల్‌పై పాఠశాలకు వస్తూ ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడి కాలు, చేయి ఫ్రాక్చర్ అయ్యాయి. చీరాలలో చికిత్స పొందుతూ ఇంటికి చేరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి, స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహనరావు, ఎస్ లలితా పరమేశ్వరి, సిహెచ్ భవానీ దేవి, సూర్యనారాయణ మంగళవారం రామచంద్రాపురంలోని విద్యార్థుల ఇంటికెళ్లి పరామర్శించారు. తమ వంతు చిరుసాయంగా పాఠశాల సిబ్బంది తరపున వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15వేలు ఆర్థిక సాయం అందించారు. గాయపడిన విద్యార్థుల అక్క కోడూరు స్వేచ్ఛామని ఈ ఏడాది 10వ తరగతిలో 589 మార్కులు సాధించి ప్రస్తుతం నూజివీడు ఐఐఐటిలో చదువుచున్నది.


ఆర్థిక సాయం అందజేస్తున్న ఉపాధ్యాయులు

పెన్షన్ పితామహుడు నకారాకు నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

పెన్షన్ ఉద్యమానికి మార్గదర్శకుడిగా పేరు గాంచిన డిఎస్ నకారా వర్ధంతి స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం ఘనంగా నిర్వహించారు. భాగ్యనగర్ 4వ లైనులోని సంఘ భవనంలో సభకు అడుసుమల్లి అనంతకోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సంఘం అభివృద్ధికి అందరం కలసికట్టుగా పని చేద్దామని అన్నారు. మొదటగా నకారా విగ్రహానికి పుష్పమాల అర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో రిటైర్డ్ ఆర్జెడి డాక్టర్ యు దేవపాలన మాట్లాడారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపిన పాత్ర గుర్తుచేశారు. పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ పెన్షనర్ల పట్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చూపుతున్న నిర్లక్ష్యాన్ని, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రస్తావించారు. విశ్రాంత ప్రిన్సిపాల్ ఎస్ శంకరరెడ్డి సంఘానికి రూ.20వేల విలువైన కంప్యూటర్, సిపియు అందచేశారు. మేడం జయారాణి, నర్రా గోపాల్, ఎస్ శంకరరెడ్డి, మక్కెన వెంకటేశ్వర్లను సభలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి నిమ్మరాజు నాగేశ్వరరావు, కోశాధికారి వారణాసి రఘురామశర్మ, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, పి బ్రహ్మానందం, పల్లెపు ఆంజనేయులు పాల్గొన్నారు.


కంప్యూటర్ బహుకరిస్తున్న దాత శంకరరెడ్డి


మాట్లాడుతున్న ఎస్ఐ భార్గవ

శక్తి యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి - నగరం

మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 'శక్తి యాప్' గురించి అవగాహన కలిగి ఉండాలని శక్తి టీం ఎస్ఐ భార్గవ్ అన్నారు. మండలంలోని ఈదుపల్లిలోని ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూలులో ఆయన మాట్లాడారు. ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు 'శక్తి యాప్' ప్రాముఖ్యత, ఉపయోగించే విధానంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. బాలికలు యాప్‌ను ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకుని పోలీసు సేవలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.


పిఎసిఎస్ అధ్యక్షులు ప్రమాణం చేస్తున్న రావుల సింగరకొండ

పిఎసిఎస్ అధ్యక్షులుగా 'శింగరకొండ'

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కోటపాడు పిఎసిఎస్ అధ్యక్షునిగా రావుల సింగరకొండ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పిఎసిఎస్ ప్రత్యేక అధికారి సర్దార్ ఆహమద్ పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. సభ్యులుగా మక్కెన ఆంజనేయులు, కట్టా సుబ్బారావు పదవి స్వీకారం చేశారు. కోటపాడు పిఎసిఎస్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, కుక్కపల్లి ఏడుకొండలు, తాటిచిన సుబ్బారావు, చింతల సహదేవుడు, కాటా అంజయ్య, గడ్డం నాగేశ్వరరావు, గోరంట్ల వీరయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి స్వామి

కొండపి పంచాయతీ ఎన్నికల్లో ..

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు, కొండపి

కొండపి పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో టిడిపి కొండపి గ్రామ నాయకులతో మంత్రి స్వామి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆగస్టు 10 న కొండపి పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంత్రి నాయకులతో చర్చించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సుమారు 14 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఎన్నిలకు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. ఏడాదిలోనే నియోజకవర్గంలో ప్రత్యేకించి కొండపి గ్రామంలో కోట్లాది రూపాయల విలువైన అభివద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. నేటి నుంచి ఎన్నికల ఫలితాల వరకూ కూటమి ఎన్నికలపై దష్టి సారించాలన్నారు. కొండపిలో కూటమి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బి.సోమయ్య, ఎన్.సుబ్బరామయ్య, రావెళ్ల రమేష్‌బాబు, ముక్కుప్రసాదు, మునగల జాను, వై.పెద్దోడు, అనుమాల ప్రసాదు, మానికొండ వెంకటేశ్వర్లు,కాలేషా, నేతి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరణ

తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాల యంలో మంత్రి స్వామి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడిక్కడే కొన్ని అర్జీలను పరిష్కరించారు.

మంత్రి స్వామికి సన్మానం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం, పాత శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని అయ్యప్ప నగర్‌లో బాపట్ల వారి కొలుపులు మంగళ వారం నిర్వహించారు. కొలుపుల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొని దేవర ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాపట్ల సురేష్, బాపట్ల మాలకొండయ్య నివాసానికి మంత్రి వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి స్వామిని ఘనంగా సన్మానించారు.



మంత్రిని సన్మానిస్తున్న నిర్వాహకులు

మంత్రి వెంట మించల బ్రహ్మయ్య, గాలిహరిబాబు, చీమకుర్తి కృష్ణ, సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, కల్లగుంట నరసింహ, మేకల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సమానత్వం కోసం

సమరశీల ఉద్యమాలు నిర్మించాలి : ఐద్వా

ప్రజాశక్తి-కొండపి

సమాజంలో నేటికీ స్త్రీ సమానత్వానికి నోచుకోలేదని; పురుషాధిపత్యం భావజాలం, అసమానతలు పెంచుతూనే ఉందని, దానికి వ్యతిరేకంగా సమరశీల ఉద్యమాలు నిర్మించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు నిచ్చారు. కొండపి మండలం పెరిదేపి గ్రామంలోని ఎంఎస్ విజ్ఞాన కేంద్రంలో ఐద్వా 4వ మండల మహాసభ ఎస్‌కె.మస్తానమ్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విముక్తి లక్ష్యంగా ఐద్వా పనిచేస్తుందని తెలిపారు. స్వాతంత్రానికి పూర్వం మహిళలు ఇంటి నుంచి బయటకు రాలేని కాలంలో సామాజిక సమస్యలు, మూఢ భావాలు, సనాతన సాంప్రదాయాలకు వ్యతిరేకంగా, మరొకవైపు స్వాతంత్రోద్యమంలో అనేకమంది మహిళా నేతలు విరోచిత పాత్ర పోషించారని తెలిపారు. బాల్య వివాహాలు, వరకట్న దురాచారం మహిళలపై జరుగుతున్న హింస దాడులు అరికట్టాలని, విద్య ఉద్యోగ, రాజకీయాల్లో మహిళలకు అవకాశాలు కల్పించాలని వారు పోరాడారని తెలిపారు. .వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కెజి. మస్తాన్ మాట్లాడుతూ మహిళా ఉద్యమాలకు అన్ని విధాలా అండదండగా ఉంటామని తెలిపారు. నేడు కేంద్రంలోని పాలకులు మనుధర్మ శాస్త్రాన్ని నెత్తికెత్తుకొని మహిళలను, ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్బంధించే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.



జెండా ఆవిష్కరణలో ఐద్వా నాయకులు

తొలుత ఐద్వా పతాకాన్ని సీనియర్ నాయకురాలు మల్లెల సింగమ్మ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి మల్లెల కొండయ్య, మల్లెల చిన్న పేతురు, అంగలకుర్తి చిన్న బ్రహ్మయ్య, ఎం. సంపూర్ణ, ఎ.అంజమ్మ, సుజాత, మమత, ఆదాము, నవనీతం యేస్తేరమ్మ, కోటేశ్వరి, కెజియా, పరిమళ, సుభాషిణి, పద్మ, గంగమ్మ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఐద్వా మండల అధ్యక్షురాలుగా అంగలకుర్తి మాధవి, కార్యదర్శిగా ఎ.విశ్రాంత, ఉపాధ్యక్షురాలుగా మల్లెల నిర్మల, సహాయ కార్యదర్శిగా లక్కీ పోగు నిర్మల, కోశాధికారిగా జి. సౌజన్య, కమిటీ సభ్యులుగా 15 మంది ఎన్నికయ్యారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉత్తమ క్రీడా కారులకు పుట్టినిల్లు లాంటిదని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. తమిళనాడులోని తిరుచిరా పల్లిలో ఈనెల 19-20 తేదీల్లో నిర్వహించిన 6వ సౌత్ జోన్ పెన్ కాక్ సిలాట్ పోటీలు - 2025లో విజయం సాధించిన క్రీడాకారులను ఎమ్మెల్యే మంగళవారం అభినందించారు. ఆంధ్రప్రదేశ్ తరపున మొత్తం 110 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో ఒంగోలుకు చెందిన ఆటగాళ్లు ఓవరాల్ ఛాంపియన్ షిప్‌తో పాటు ద్వితీయ స్థానం సాధించారు. బంగారు పతకాలు సాధించిన వి.ముని శేఖర్ రెడ్డి, శశిధర్ రెడ్డి,సయ్యద్ ఖాదర్ హుస్సేన్, హేమంత్ రెడ్డి, ప్రేమ్ కుమార్,పి తరుణ్ కుమార్,డి లీలావతి, సిల్వర్ పతకాల విజేతలు కళావతి, సాయిరామ్, నాగేంద్ర బాబును అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎపి పెన్‌కాక్ సిలాట్ అసోసియేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఐ. దేవి వర ప్రసాద్,ఎపి పోలీస్ విభాగం పెన్ కాక్ సిలాట్ హెడ్ కోచ్ మరియు సౌత్ జోన్ ప్రధాన కార్యదర్శి పి.మనోజ్ సాయి, ప్రకాశం జిల్లా పెన్‌కాక్ సిలాట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఎ. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వ్యకాసం మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-చీమకుర్తి

వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యద ర్శులుగా తన్నీరు సుజాత, కంకణాల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ సందర్భంగా నూతన కమిటీని మంగళ వారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గంగుల చెన్నకేశవులు, వంజ చెన్నయ్య, సహాయ కార్యదర్శిగా తొట్టెంపూడి రామారావు, జనరాజుపల్లి యలమంద, కమిటీ సభ్యులుగా బొంత భాస్కర్, ఎం,అంజయ్య, రాకింది రామ కోటయ్య, జె.మోషే, గుంటూరు సాల్మన్, మన్నెమ్మ, రావూరి వెంకట్రావు, కుంచాల చలపతిరావు, దమ్మాల వెంకటరావు ,ప్రేమ కొండయ్య, పసుపులేటి వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని ఉపాధి హామీ పనుల బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని మహాసభ డిమాండ్ చేస్తూ తీర్మానం చేసింది.



తన్నీరు సుజాత



కంకణాల వెంకటేశ్వర్లు

పోలింగ్ కేంద్రాల సందర్శన

ప్రజాశక్తి-కొండపి

కొండపి పంచాయతీకి వచ్చేనెల 10న ఎన్నికలు జరగ నున్నాయి. అందులో భాగంగా ఎంపిడిఒ రామకృష్ణ మంగళ వారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపి పంచాయతీ ఎన్నికలకు నేడు నోటిఫికేషన్ విడుదల వుతుందన్నారు. పంచాయతీలో మొత్తం 14 వార్డులు ఉన్నట్లు తెలిపారు 6,688 ఓట్లరు ఉన్నారన్నారు. ఎన్నికలకు సంబంధించిన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏడు పోలింగ్ కేంద్రాలు,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంపిడిఒ వెంట డిప్యూటీ ఎంపిడిఒ అంజలీదేవి, ఎంఇఒ-2 రామారావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల్లో పరిశీలిస్తున్న ఎంపిడిఒ

సర్పంచి పదవి ఎస్సి మహిళకు రిజర్వుడ్

కొండపి సర్పంచి పదవి ఎస్సి మహిళకు రిజర్వుడ్ అయినట్లు ఎంపిడిఒ రామకష్ణ తెలిపారు. ఒకటో అన్ రిజర్వుడ్, రెండో వార్డు ఎస్సి జనరల్, మూడవ వార్డు అన్ రిజర్వుడ్, నాలుగో వార్డు ఎస్సి మహిళ, ఐదో వార్డు బీసీ జనరల్, ఆరోవార్డు జనరల్ మహిళ, ఏడవ వార్డు జనరల్, ఎనిమిదవ వార్డు బీసీ మహిళ, తొమ్మిదవ వార్డు అన్‌రిజర్వుడ్, పదో వార్డు ఎస్సి జనరల్,11వ వార్డు ఎస్సి మహిళ,12వ వార్డు బీసీ మహిళ,13వ వార్డు అన్‌రిజర్వుడ్,14వ వార్డు అన్ రిజర్వుడ్ అయినట్లు ఎంపిడిఒ తెలిపారు.

నూతన రైతు బజార్లకు ప్రతిపాదనలు

మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ వరలక్ష్మి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లాలో కొత్తగా నాలుగు రైతు బజార్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.వరలక్ష్మి మంగళవారం తెలిపారు. ఒంగోలు నగరంలోని రామ్ నగర్, కర్నూల్ రోడ్డు, చీమకుర్తి, మార్కాపురంలో కొత్త రైతు బజార్ల ఏర్పాట్లుకు ప్రతిపాదనలు పంపామన్నారు. ఆయా ప్రాంతాల్లో స్థానికుల అవసరాలను దష్టిలో ఉంచుకుని నూతన రైతు బజార్ల ఏర్పాటు చేయతలపెట్టినట్లు తెలిపారు.



అందుకు అవసరమైన స్థలాలకోసం జాయింట్ కలెక్టర్, ఆర్‌డిఒ, మార్కాపురం సబ్ కలెక్టర్‌కు లేఖలు రాసి స్వయంగా సంప్రదించమన్నారు. స్థలం లభ్యతను బట్టి రైతు బజార్ల ఏర్పాటు చేయనున్నట్లు ఆమె వివరించారు. ఈ పాటికే ఒంగోలు నగరంలో కొత్తపట్నం బస్టాండ్, లాయర్ పేట, దిబ్బలరోడ్‌లో రైతు బజార్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. యర్రగొండపాలెంలోనూ రైతుబజార్‌ను ప్రారంభిం చినట్లు తెలిపారు.కనిగిరిలో రైతుబజారు నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. త్వరలోనే ప్రారంభించనున్నట్లు వరలక్ష్మి తెలిపారు.